# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి ఏకాదశి అభిషేక పూజలు



శ్రీ విశ్వవసు సంవత్సరం జేష్ఠ మాసం కృష్ణపక్షం ఏకాదశి శనివారం బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక,అర్చన, ఏకాదశి ప్రత్యేక పూజలు,శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ఏకాదశి నాడు శనివారం ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 10


# పంచాయతీల ప్రగతిపై పంచాయత్

**అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ అప్లోడ్ చేయాలి కలెక్టర్ విజయేందిర బోయి**

**పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఎం.పి.డి. ఓ లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

2023-24 సంవత్సరం లో గ్రామ పంచాయతీ లలో జరిగిన అభివృద్ధి,ప్రగతి పై పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ, అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఎం.పి.డి. ఓ లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం లో కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాకు మొదటి స్థానంలో జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు వచ్చేలా అందరూ కృషి చేయాలని అన్నారు.






# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా సాధికారత సాధించాలి

మహిళలు వ్యాపారంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధితో ఆర్థికంగా సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ఉదయం ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ద్వారా మీనాక్షి మహిళా సంఘం క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.

# యోగా మన నిత్యజీవితంలో ఒక భాగం కావాలి




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి- భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్ లో శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు

# పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ

**15 తులాల బంగారం 12 వేల నగదు అపహరణ..**

**మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రమణారెడ్డి**

**క్లూస్ టీంతో ఆధారాల కొరకు అన్వేషణ**



# పంచాయతీల ప్రగతి పై పంచాయత్

**అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ అప్లోడ్ చేయాలి కలెక్టర్ విజయేందిర బోయి**

**- పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఎం.పి.డి. ఓ లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** 2023-24 సంవత్సరం లో గ్రామ పంచాయతీ లలో జరిగిన అభివృద్ధి,ప్రగతి పై పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ఇండికేటర్ లు ఖచ్చితంగా డేటా సేకరణ, అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఎం.పి.డి. ఓ లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం లో కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాకు మొదటి స్థానంలో జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు వచ్చేలా అందరూ కృషి చేయాలని అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిడిఓ లు, యం.పి.ఓ. లు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 2023-24 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తొమ్మిది థీమ్ ల పై పేదరికం లేని, పంచాయతీల్లో జీవనోపాదుల పెంపు, ఆరోగ్యకరమైన పంచాయతీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు వున్న పంచాయతీ, పచ్చదనం, పరిశుభ్రత పంచాయతీ, పంచాయతీ స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజికంగా న్యాయం, సామాజికంగా భద్రత, సుపరిపాలన తో పంచాయతీ, మహిళా స్నేహ పూర్వక పంచాయతీ 9 థీమ్ లలో సూచికలలో సంబంధిత శాఖల నుండి డేటా సేకరణ, ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించి మండల అధికారుల నుండి జులై 15 లోగా డేటా సేకరణ చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్లోడ్ చేసిన డేటా మండల అధికారుల లాగిన్ కు పంపడం జరుగుతుందని, మండల అధికారులు డేటా ను పరిశీలన చేసి పంచాయతీ కార్యదర్శులకు ఖచ్చితమైన డేటా అప్లోడ్ చేసేలా డేటా లో సవరణ ఉంటే తెలియచేయాలని అన్నారు. మండల స్థాయి అధికారుల వెరిఫికేషన్ తర్వాత జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ సి.ఈ. ఓ కు పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు పరిశీలించిన తర్వాత రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు.గత సంవత్సరం గ్రామాల ప్రగతి లో తెలంగాణ రాష్ట్రం గుజరాత్ తర్వాత దేశంలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. జి.పి.లు ఏం కేటగిరి లో ఉండే విధంగా ఉంటే జి పి ల ప్రగతి లో జిల్లా, రాష్ట్రం ముందు వరుసలో వుంటుందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 ర్యాంకింగ్ లో జిల్లా మెరుగైన స్థానం లో నిలుపాలి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 ర్యాంకింగ్ లో జిల్లా ను మెరుగైన స్థానం లో నిలుపాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం జిల్లా రాష్ట్రం లో ఆరవ స్థానంలో నిలిచిందని అధికారులు సమావేశంలో తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాను



మెరుగైన స్థానంలో నిలిచేలా పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి. ఓ.లు,ఎం.పి. ఓ.లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ర్యాంక్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్, సిటిజన్ ఫీడ్ బ్యాక్,అబ్జర్వేషన్ ప్లాంట్స్, ప్రత్యక్ష పరిశీలన ఆధారంగా గ్రామాలకు ర్యాంక్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కొన్ని అంశాలు స్వయం మదింపు చేసి మార్క్ లు వేయాలని, కేంద్ర ప్రభుత్వం థర్డ్ పార్టీ నుంచి వచ్చిన టీమ్ 20 గ్రామాలను,గ్రామం లో 20 గృహాలను పరిశీలన చేసి 1000 మార్క్ లలో 540 మార్కులు వేస్తారని తెలిపారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలలో పరిశీలించి ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మార్కింగ్ చెడు వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని ఎం.పి.డి.ఓ లను ఆదేశించారు. ప్రధాన మంత్రి దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఈ నెల 25 నుంచి అవగాహన సదస్సులు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకముల పై జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో, ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 14 చెంచు నివాస గ్రామాలలో జూన్ 25వ తేదీ నుండి జులై 8వ తేదీ వరకు ఎం.పి.డి ఓ ల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రధాన మంత్రి జన్మన్, ధర్తి ఆభా అభియాన్ కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగు వాటి పై సర్వే నిరహించిన వివరాలు తో అవగాహన సదస్సుల్లో సంబంధిత శాఖల చే ప్రతి కుటుంబంకు 100 శాతం పథకాలు మంజూరు చేయాలని సూచించారు. అవగాహన సదస్సులలో రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ ,కె.సి. సి కార్డ్, జన్ ధన్ అకౌంట్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిపిఓ పార్థసారథి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్, ఎంపిడిఓ లు, యం.పి.ఓ. లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన నగర పంచాయతీ కమిషనర్

బేతంచర్ల : బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ శనివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజనం వంట తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులను భోజనం యొక్క నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.

## ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యుష్, జిల్లా స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న ఆహారం తో చిన్న వయస్సులోనే రోగాల భారిన పడుతున్నారన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**సిద్దిపేట :** మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజులపాటు ప్రణాళిక ప్రకారంగా యువతకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగు లాంటిదని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులవుతారు కాబట్టి ఉన్నత పాఠశాల విద్యా స్థాయి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల 26వ తేదీ వరకు మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఒకరోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలని, అన్ని విద్యా సంస్థలలో సమీప ప్రాంతాల పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖ అధికారులచే ఆయా విద్య సంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్య సంస్థలో వాల్ పోస్టర్లు అంటించాలని, యువతను ఆకర్షించేలా మాదకద్రవ్యాల నియంత్రణపై యువకుల చేతనే స్లొగన్స్ రాయించాలని, చివరి రోజు 26 వ తేదీ విద్యార్థులతో జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వక్తలచే పెద్ద ఎత్తున యువతకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ కాంత్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, అడిషనల్ డిఆర్డిఓ, విద్యా, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

**ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు**

**హైదరాబాద్ :** మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసి తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం






**250 మంది పోలీస్ అధికారుల సిబ్బందితో యోగా మెడిటేషన్ కార్యక్రమం**

**జిల్లా ఎస్పీ డీ.జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 21:** ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం జిల్లా పోలీస్ కవాతు మైదానము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో డాక్టర్.నారాయణ ప్రొఫెసర్ జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి యోగ మెడిటేషన్ నిర్వహించారుదఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్పవైన సంపదలలో యోగా ఒకటి. శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యానికి దోహదపడే ఈ యోగ పద్ధతులు పూర్వీకులు మనకు అందించిన అరుదైన వరం యోగా మనలో శాంతి సమతుల్యత కేంద్రీకరణ శారీరక ధృఢత్వం మెరుగవుతుంది. ఒకవేళ ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో కొంత సమయం యోగాకు కేటాయిస్తే అది వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడటమే కాక సమాజం మొత్తంగా శాంతియుతంగా సుస్థిరంగా ఉండేలా చేస్తుంది. పోలీసు ఉద్యోగం అనేది శారీరకంగా మానసికంగా ఎంతో ఒత్తిడితో కూడుకున్నదిగా ఉంటుంది. అలాంటి పర్యవేక్షణ పాత్రలలో ఉన్న ప్రతి పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా వంటి సంప్రదాయ సాధనలను అలవర్చుకోవడం ఎంతో అవసరం. మన శరీరానికి ధైర్యం.మనసుకు ఓర్పు మన పనితీరు మెరుగయ్యేలా చేసే మార్గం యోగా. పోలీస్ శాఖలోని ప్రతి ఉద్యోగి జిల్లా ప్రజలందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతినిత్యం కనీసం కొన్ని నిమిషాలు యోగా సాధనకు కేటాయించాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన వ్యక్తి వల్లే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుంది అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వాసులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యంగా శాంతియుతంగా జీవించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి సురేష్ కుమార్ డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి.డిటిసి డిఎస్పి గిరిబాబు.ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్. రూరల్ సీఐ గాంధీ నాయక్. వుమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మాగ్దమ్ అలీ. ఆర్ ఐ లు కృష్ణయ్య.నగేష్.రవి. సబ్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 21 (ప్రజా జ్యోతి)** మారుతున్న జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగుణ యోగాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు. అదేవిధంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టు తెలిసిన, వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ, డా. డా. జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాజాపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్21:శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ యోగా ఉపయోగాలు ఉంటాయని ప్రతిరోజు యోగా చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ఆసనాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విజయ హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ రావు ప్రతాప్ నర్సింలు శిరీష నిర్మల శశిరేఖ మంగళ రఘురాం రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీచుపల్లి గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 21:** జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ గురుకుల బాలుర స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీచుపల్లి గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల యందు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగింది.యోగ ప్రతిరోజు చేయడం వల్ల శరీరం యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుంది అవయవాలన్నీ కూడా సరైన పద్ధతిలో ఉంటాయి యోగో ప్రతినిత్యం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటాము ఎలాంటి రోగాలు కూడా దరిచేరకుండా ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ యోగా, సంగీత దినోత్సవ వేడుకలు..

**గురువులకు ఘన సత్కారం..**



**దేవరకద్ర జూన్21 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లల ఆవరణలో అంతర్జాతీయ యోగా ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాభ్యాసనాలుఆలపించిన దైవ భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. యోగా గురువు , గ్రామ మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి విద్యార్థులకు యోగా సాధన చేయించారు. యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు.చిన్నతనం నుంచే యోగాను అలవర్చుకొని ఆరోగ్య వంతులుగా జీవించాలని సూచించారు. కాగా ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ గాయకులు, ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన స్వయంగా తన మధుర స్వరంతో పాటలను ఆలపించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని కలిగించారు. సమాజంలో సంగీతానికి ఒక గొప్ప శక్తి ఉందని అన్నారు. జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. సంగీతం రోగాలను దూరం చేస్తుందని అన్నారు. అనంతరం యోగా గురువు రాం దేవ్ రెడ్డి, గాయకురాలు ఎస్. కల్పనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాగా యోగా గురువు రాందేవ్ రెడ్డి తన స్వ%శీ%త ఖర్చుతో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల హెచ్ యం లు మురళీధర్ , ఎస్.కల్పన ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి , లయన్ అశ్విని చంద్రశేఖర్ , ఆశ్ర ఖాద్రి , కమల్ రాజ్, మదన్ , వెంకట్రాములు , కొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీ, పాండమ్మ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా సాధికారత సాధించాలి

వనపర్తి ప్రతినిధి, జూన్ 21 (ప్రజా జ్యోతి): మహిళలు వ్యాపారంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధితో ఆర్థికంగా సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ఉదయం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ద్వారా మీనాక్షి మహిళా సంఘం క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా మహిళా సాధికారత సాధించేందుకు మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్, సిమెంట్ ఇటుకల తయారీ, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళికతో ముందుకు వచ్చి వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. ఈ ప్రారంభం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పి డి డి.ఆర్ డి ఓ ఉమాదేవి, మెప్మా డి.ఎం.సి బాలరాజ్, మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి ఏకాదశి అభిషేక పూజలు

-పరమశివునికి మహాన్యాస రుద్రాభిషేకాలు

నాగర్ కర్నూల్: జూన్ 21(ప్రజా జ్యోతి) శ్రీ విశ్వవసు సంవత్సరం జేష్ఠ మాసం కృష్ణపక్షం ఏకాదశి శనివారం బిజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక,అర్చన, ఏకాదశి ప్రత్యేక పూజలు,శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ఏకాదశి నాడు శనివారం ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులున్న రోజు శనేశ్వరస్వామికి ప్రత్యేకంగా పూజించినా, అభిషేకించినా విశేష పుణ్యఫలతం దక్కుతుందన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లుతెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, అదనపుజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాజేశ్వరి, మండల గ్రామీణ అభివృద్ధి అధికారి కథలప్ప,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యోగాతో శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

-డాక్టర్.షాబాజ్ మాలిక్

నాగర్ కర్నూల్ :21 (ప్రజా జ్యోతి) ఆరోగ్య పరిరక్షణకు మన పూర్వీకులు పురాతన కాలంలోనే మనకు పలు మార్గదర్శకాలు సూచించారని,అందులో యోగ,ప్రకృతి వైద్యం, ఆయుర్వేదము, వంటివి ఎంతో శ్రేష్టమని జిల్లా యునాని వైద్యాధికారి డాక్టర్. షాబాజ్ మాలిక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగను ప్రతి ఒక్కరూ దినచర్య గా అలవరుచు కావాలని, యోగవల్ల మనిషియొక్క ఆరోగ్యస్థాయి పెరగడంతో పాటు రోగాల బారిన పడకుండా ముందస్తుగా మెడిసిన్లా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు రవీందర్, ఫార్మాసిస్ట్ మురళి కృష్ణ, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, సత్యవతి, వైద్య సిబ్బంది ఉన్నారు.




## కమ్యూనిటీ సానిటేషన్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



నాగర్ కర్నూల్ : జూన్ 21ప్రజా జ్యోతి బిజినపల్లి మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామం లోని శనేశ్వర స్వామి దేవాలయం ప్రాంగాణంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించే కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ నిర్మాణానికి శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు అధికారి రాజేశ్వరి భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రెండు లక్షల పదివేలు మరియు గ్రామపంచాయతీ ద్వారా 90 వేల రూపాయలు మొత్తం 3మూడు లక్షల రూపాయల ద్వారా ప్రజా ఉపయోగానికి శానిటేషన్ కాంప్లెక్స్ నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి రాజేష్ కుమార్, కోఆర్డినేటర్ ఉపన్న,మండల అభివృద్ధి అధికారి కథలప్ప తో పాటు అదనపు కార్యక్రమ అధికారి మల్లికార్జున్, ఈసీ రామ్మోహన్ రెడ్డి, సాంకేతిక క్షేత్ర సహాయకులు రాజు, దేవదాస్, ఆలయ ప్రధాన పూజారి డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి, శాంత కుమార్, కమిటీ సభ్యులు ప్రభాకర్ చారి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవెలెబుల్ స్కూల్ ప్రవేశాలకు 23న లక్కీ డీప్ ద్వార ఎంపిక



మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) 2025 - 26 విద్యా సం.నికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 3.5.8వ తరగతులలో చేరుటకు దరఖాస్తులు చేసుకున్న గిరిజన అభ్యర్థులు తేది.23.06.2025 సోమవారం నాడు మ. 4.00 గం.లకు లక్కీ డ్రా జిల్లా కలెక్టర్, మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో సమావేశ మందిరం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాలకొండ, మహబూబ్ నగర్ నందు జరుపబడునని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కె. జనార్ధన్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన గలరని తెలిపారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డు పంపిణీ..



దేవరకద్ర జూన్ 21 ప్రజాజ్యోతి మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో శనివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు సంఘం అధ్యక్షుడు నక్క రఘు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఐదు లక్షల ప్రసిటింగ్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా వెంకటయ్య పల్లి గ్రామం11చెరువులు అన్యానికి ఆక్రమణకు గురైతున్నాయని శిఖం భూములు కబ్జాదారుల పాలు అవుతున్నాయని ఆయన రెవెన్యూ అధికారులకు వివరించారు. వాటిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# యోగా మన నిత్యజీవితంలో ఒక భాగం కావాలి






:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్21:**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి– భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్ లో శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు హాజరై యోగాసనాలు వేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన సందేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. నేడు ఎన్నో దేశాలలో యోగా దినోత్సవం జరపడం ద్వారా యోగా కు నిత్య జీవితంలో ఉన్న ప్రాధాన్యత తెలియజేస్తుందన్నారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు చదువుతో పాటు యోగా కూడా చేయించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదని చెప్పారు. మన ఆధ్యాత్మిక,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం యోగ. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మెరుగుపరచుకుందాం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డి మాట్లాడుతూ....యోగ జీవన విధానంలో మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాను ప్రతిరోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని,అలాగే ఆచరించాలన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనం సొంతం

భారత్ ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగ

యోగ దినోత్సవంలో పాల్గొన్న 180 మంది పోలీసు అధికారులు సిబ్బంది

జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు




**వనపర్తి ప్రతినిధి, జూన్ 21 (ప్రజా జ్యోతి):** ప్రపంచ పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటగా యోగా శిక్షకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ యోగ ఆసనాలను జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలియజేస్తూ చేయించారు. ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మొదటగా సిబ్బందికి పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆధునిక సమాజపు పోకడలకు లొంగిపోయి, అనారోగ్యంతో సన్నగిల్లుతున్న మనిషికి యోగా ప్రకృతిసిద్ధమైన శక్తిని అందిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతూ ప్రమాద పరిస్థితులు నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ అనేది వయసుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధనమని పేర్కొంటూ యోగా ఆసనాల వల్ల అనారోగ్య బారిన పడకుండా, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్లు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని వారికి యోగ ఎంతగానో తోడ్పాటు అందజేస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుతూ విధులను నిర్వర్తించాలని సూచించారు. యోగ ప్రాణాయామం ఆసనాలు వలన మానసిక, శరీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. గుండెకు, శరీరానికి, మనసుకు అన్నిటికీ యోగ ఉత్తమమైన మార్గమని తెలిపారు. నేడు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ అనారోగ్యం పాలవకుండా ఒత్తిడి వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, బిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, మగ్ధంభారీ, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే



**మల్దకల్ జూన్21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో యోగా డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు, ప్రాణాయామాల యొక్క ప్రత్యేక ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, హనుమంతు, రామాంజనేయులు గౌడ్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వహిత సేవా ట్రస్ట్ జోగులాంబ గద్వాల జిల్లా సభ్యులు కే వెంకటేష్, గోవిందు, తిమ్మప్ప, రంగస్వామి,ెండ్డప్ప, తిరుమలేష్ పాల్గొన్నారు.

## తపోవన్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు..



**దేవరకద్ర జూన్ 21 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో శనివారము తపోవన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల ఆసనాలు వేయడం జరిగింది. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యం కూడా ఎంతో మంచిగా ఉంటుందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన కార్మికులు..



**దేవరకద్ర జూన్ 21 ప్రజాజ్యోతి** జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు సంబందించిన సమ్మె నోటీసును దేవరకద్ర మునిసిపల్ కమీషనర్ లక్ష్మారెడ్డి కి శనివారము కార్మికులు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. కార్మికులకు నష్టం జరిగే 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని నెలకు 26000/వేతనం ఇవ్వాలని మునిసిపల్ సిబ్బంది ని పెంచాలని డిమాండ్ చేశారు. బివేణుగోపాల్ అధ్యక్షులు రాములు అధ్యక్షులు నరహరి ప్రధాన కార్యదర్శి రాజు సహాయ కార్యదర్శి భాను రమేష్ పాల్గొన్నారు

# చదువుతోపాటు కరాటేఅవసరం..



విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ
.. సామాజికవేత్త సక్కరి ఆంజనేయులు



**దేవరకద్ర జూన్ 21 ప్రజా జ్యోతి** సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు కరాటేనేర్చుకోవడం ఎంతో ముఖ్య ఉద్దేశమని దానివల్ల ఎంతో ఉపయోగం ఉన్నదని ప్రముఖ సామాజికవేత్త సక్కరి ఆంజనేయులు అన్నారు. శనివారము మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామంలో పాఠశాల వద్ద విద్యార్థులకు కరాటే శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో కొంతమంది విద్యార్థులకు వివిధ రకాల సంబంధించి బెల్ట్, మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి ఆత్మ రక్షణ కోసం సమాజంలో కరాటే ఎంతో అవసరం అని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కరాటే నేర్చుకోవడం వల్ల కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పోటీలో గెలుపొంది బహుమతులు తీసుకొని రావాలని ఉంటుందని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కూడా నిరంతరంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కరాటే మాస్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి కరాటే నేర్చుకోవడం వల్ల రాను రాను పెద్ద పెద్ద బహుమతులు అందుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి విద్యార్థినీ కూడా చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం చాలా అవసరమని దాని వలన ఎంతో ఉపయోగం ఉన్నదని ఆయన అన్నారు. పాఠశాల హెచ్ఎం ఉమాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో రాను రాను విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని సంఖ్య పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు మరింత కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఆమె అన్నారు. ప్రస్తుత పాఠశాలలో విద్యార్థులకు సంబంధించి అన్ని ఉన్నా కూడా ప్రైవేటు పాఠశాల వైపు మొగ్గు చూపుడము విచిత్రంగా ఉన్నది అని ఆమె అన్నారు. ఇప్పుడు నుంచైనా విద్యార్థుల తల్లిదండ్రులు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించుటకు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని ఆమె అన్నారు. అనంతరము శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** నిత్య జీవితంలో ఒత్తిడులను అధిగమించి యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రి లో ఆయుష్ శాఖ యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను అలవాటుగా చేసుకోవాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం "యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే థీమ్" తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా ద్వారా మానసిక శారీరక శ్రేయస్సు తో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యం. స్థిరమైన జీవనం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో యోగాను అనుసంధానించడం ఈ థీమ్ యొక్క ముఖ్య లక్ష్యంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. యోగ అభ్యాసం ద్వారా విద్య శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా, మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును. అలాగే విద్యార్థుల్లో చదువుపై దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుంది. యోగ అభ్యాసం ఉద్యోగుల్లో విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది.నిత్య జీవితంలో యోగా భాగం అయితే, విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో



ఉంటారన్నారు. యోగ సాధన ద్వారా మెరుగైన ఆరోగ్యం, చురుకుదనం సాధించగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్ర శేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె.కృష్ణ,డి.ఫ్ ఓ సత్యనారాయణ, మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ) జరీనా, డి.పి.ఓ పార్థ సారథి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఎల్.డి.ఎం.భాస్కర్, పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్, డి.ఈ ఈ ప్రవీణ్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు సంజయ్, డి.ఎస్. ఓ జి.శ్రీనివాస్, టూరిజం అధికారి శ్రీనివాస్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు విద్యార్థులు, విద్యార్థినులు సిబ్బంది, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి

-జిల్లా న్యాయమూర్తి డి.రమాకాంత్



నాగర్ కర్నూల్ : జూన్ 21(ప్రజా జ్యోతి) రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇంటర్నేషనల్ యోగడే కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ మరియు ఛైర్మన్ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రమాకాంత్ హాజరై ఉద్యోగులతో కలిసి యోగ ఆసనాలు వేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేయడం కోసం ప్రతి సంవత్సరం జూన్ 21 నాడు యోగా దినోత్సవం జరుపుకుంటామని అందరూ యోగాను వారి నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి, యోగ చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని రోజు యోగా చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటూ మానసిక,శారీరక ఆరోగ్యానికి ప్రయోజనాలు ఉన్నాయని, ఒత్తిడిని తగ్గించడానికి, ఏకాగ్రతను పెంచడానికి, శ్వాసక్రియ బరువును నియంత్రించవచ్చని రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని, ఏకాగ్రతను పెంచుతుందని, నిద్రను మెరుగుపర్చి, మానసిక ప్రశాంతతను చేకూర్చి సంతోషాన్ని పెంచుతుంది అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో దినచర్యలో భాగంగా చేసుకోవాలి యోగాలో ప్రాణాయామం చాలా ముఖ్యమైనదని దీనివల్ల జ్ఞాపకశక్తి,ఏకాగ్రత మెరుగవుతుందని ఉద్యోగులు రోజు యోగా చేయడం వల్ల పని ఒత్తిడి నుంచి బయటపడొచ్చని ప్రస్తుత సమాజంలో పురుషులు, స్త్రీలు అనే తేడా లేకుండా వయస్సుతో సంబంధం లేకుండా అందరూ బిజీ లైఫ్ కు అలవాటు పడ్డారని శారీరక శ్రమకు దూరంగా,ఒత్తిడికి దగ్గరగా జీవిస్తు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని యోగా చేయడం వల్ల ఇటువంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు అన్నారు.కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వెంకట్ రామ్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ నిధి మరియు బార్ ప్రెసిడెంట్ రవికాంత్ రావ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బ్రాహ్మశ్వర్ రావ్, న్యాయశాఖ ఉద్యోగులు, న్యాయవాదులు, పత్రిక సోదరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పెట్టుబడి సాయం కింద 205.65 కోట్ల రూ.లు రైతుల అకౌంట్ల లో జమ



మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) వానాకాలం సీజన్ 2025 పంట పెట్టుబడి సాయం కింద రైతులకు ప్రభుత్వం శనివారం ఉదయం 10 గంటల వరకు జిల్లాలో 2,03,523 మంది రైతులకు 205 కోట్ల 65 లక్షల రూ.లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16 నుండి జూన్ 21 ఉదయం 10 గంటల వరకు రైతు భరోసా కింద ప్రభుత్వం 7 ఎకరాల లోపు 2,03,523 మంది రైతుల ఖాతాలకు జిల్లాలో 205.65 కోట్ల రూ.లు నిధులు జమ చేసినట్లు ఆయన తెలిపారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

జిల్లాలో 1,67,721మంది రైతుల ఖాతాల్లో రూ.215కోట్ల 15 లక్షల రైతు భరోసా నిధులు జమ

ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్21:రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు,ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో,చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు.ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 21 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 1, 67,721 మంది రైతుల ఖాతాల్లో రూ.215 కోట్ల 15 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 183500 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు.ఇందుకోసం 262 కోట్ల 19 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 167721 మంది రైతులకు 215 కోట్ల 15 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ తెలిపారు.గుండు మాల్ మండలంలో 7101 మంది రైతులకు 8 కోట్ల 02 లక్షల రూ.లు, కోస్గి మండలంలో 11363 మంది రైతులకు 12 కోట్ల 39 లక్షల రూ.లు, కొత్తపల్లి మండలంలో 6678 మంది రైతులకు 7 కోట్ల 54 లక్షలు, మద్దూరు మండలంలో 14440 మంది రైతులకు 16 కోట్ల 01 లక్షల రూ.లు, కృష్ణ మండలంలో 7708 మంది రైతులకు 12 కోట్ల 75 లక్షల రూ.లు, మాగనూరు మండలంలో 8967 మంది రైతులకు 14 కోట్ల 12 లక్షల రూ.లు, మక్తల్ మండలంలో 20482 మంది రైతులకు 30 కోట్ల 26 లక్షల రూ.లు, నర్వ మండలంలో 12834 మంది రైతులకు 19 కోట్ల 08 లక్షల రూ.లు, ఉట్కూరు మండలంలో 17427 మంది రైతులకు 25 కోట్ల 37 లక్షల రూపాయలు, దామరగిద్ద మండలము లో 17908 మంది రైతులకు 20 కోట్ల 74 లక్షల రూపాయలు , ధన్వాడ మండలం 10607 మంది రైతులకు 11 కోట్ల 61 లక్షల రూపాయలు, మరికల్ మండలం లో 12879 మంది రైతులకు 15 కోట్ల 55 లక్షల రూపాయలు, నారాయణపేట మండలంలో 19327 మంది రైతులకు 21 కోట్ల 67 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లా లోని రైతులు విత్తనాలు,ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

పేదల సొంతింటి కల నెరవేరుతుంది

:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్21:మద్దూరు మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి మరియు వెంకట్ రెడ్డి(కడ).ఈ సందర్భంగా శనివారం రోజు మద్దూరు పట్టణ మున్సిపాలిటీ నూతన భవనాన్ని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి ప్రారంభించారు. పట్టణ కేంద్రం చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల అర్హత పత్రాలు సుమారుగా 30 మందికి అందజేశారు.మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం 6 కోట్ల 30 లక్షలు ప్రత్యేక విద్య మండలి నుండి విడుదల కావడంతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు ఇచ్చిన హామీ ప్రకారం విద్య మరియు వైద్యం తో పాటు రైతులను అన్ని విధాలు కాదుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది బీమప్ప,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం బాబు,విరేష్ గౌడ్,తిరుపతి రెడ్డి మల్లికార్జున్, రమేష్ రెడ్డి,చందు, జీడి రామకృష్ణ, పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల ప్రాంగణంలో 8వ బెటాలియన్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, స్పోర్ట్స్ విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని "ఒక భూమికి యోగ, ఒక ఆరోగ్యం" 2025 యోగా ఇతివృత్తాన్ని ప్రచారం చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు కె రవికుమార్ యోగాసనాలు, సూర్య నమస్కారాలను ఒక గంట పాటు సాధన చేయిస్తూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కల్నల్ కేకేఎస్ మార్పలే కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ వివిధ రకాల యోగా సాధనాల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఎలాంటి ఖర్చు, మెడిసిన్ లేకుండా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని సమకూర్చే యోగా ప్రపంచ ప్రజల జీవన విధానంలో అంతర్భాగం కావాలి అంటూ యువతి యువకులైన మీరంతా ఆరోగ్యకరమైన జీవనశైలి ఒత్తిడి లేని జీవనం సాగిస్తూ మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానిదేనని క్రమశిక్షణతో శరీరాన్ని, మనస్సును ఐక్యం చేసే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ యోగా అంటూ ఆధునిక జవన విధానంలో అన్ని రకాల ప్రజలు శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఈ యోగ ధ్యాన సాధన ద్వారా ఈ రుగ్మతలను జయించడంలో యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాలలో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎం వి ఎస్ జి డి సి, పాలిటెక్నిక్ కళాశాల, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలు, జెపి ఎన్ సి ల ఎన్సిసి క్యాడేట్ల తో పాటు వైస్ ప్రిన్సిపాల్ పద్మ అనురాధ, సి.హెచ్. రవళి, డాక్టర్ లక్ష్మీ నరసింహరావు, డాక్టర్ హరిబాబు, శ్రీనివాసులు, శ్రీ వాణి, ఇమ్మానియేల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ?

# పురావస్తు విభాగం విద్యార్థులతో కలిసి నిలువురాళ్లపై పరిశోధనలు



నిలువురాళ్లపై పూర్తి అధ్యయనం చేసేందుకు 10 సంవత్సరాలు పడుతుంది: డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్

నిలువురాళ్లలో మూడు రాళ్లు సూర్యుడికి అభిముఖంగా రావడం గుర్తించాము:ప్రొఫెసర్ కేపి రావ్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 21 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా క్రిష్టా మండలం ముడుమాల్ గ్రామంలో 3000 సంవత్సరాల క్రితం బృహత్ శిలా యుగంలో వెలసిన నిలువు రాళ్లపై డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ ప్రొఫెసర్ కేపి రావ్ ఆధ్వర్యంలో పరిశోధనలు జరిపారు,అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పురావస్తు శాఖ విద్యార్థులతో కలిసి నిలువు రాళ్ళను సందర్శించి వాటి ప్రాముఖ్యత గురించి చరిత్ర గురించి వివరించి విద్యార్థులతో కలిసి అధ్యయనం చేశారు. బృహత్ శిలా యుగంలో ఆది మానవులు ఇక్కడి రాళ్ళ ఆధారంగా కాలాన్ని అధ్యయనం చేసేవారు జూన్ 21 తేదీన సూర్యుడు ఉదయించే అస్తమించే సమయంలో సంభవించే మార్పులను బట్టి కాలాలను లెక్కించే వారని అందుకే జూన్ 21 వ తేదీన ఇక్కడ పరిశోధనలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కేపి రావ్ మాట్లాడుతూ జూన్ 20 వ తేదీన 21 వ తేదీన రెండు రోజులు నిలువు రాళ్లపై పరిశోధనలు చేస్తున్నామని ఈరోజు సూర్యోదయం సూర్యాస్తయాని రికార్డు చేస్తున్న సందర్భంలో నిలువురాలలో మూడు వరుసలో ఉన్న మూడు రాళ్లు సూర్యుడికి అభిముఖంగా రావడం గుర్తించాము అన్నారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ పురావస్తు విభాగానికి చెందిన మొదటి రెండవ సంవత్సరానికి చెందిన 32 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రిష్టా నది తీరాన వెలిసి ఉన్న నిలువురాళ్ళు 3,000 సంవత్సరాల క్రితానివని వీటి ప్రత్యేకతను గుర్తించి యునెస్కో గుర్తింపు దిశగా తీసుకెళ్ళలనే ఉద్దేశంతో వీటిని పరిరక్షించాలనే ఉద్దేశంతో 2021 నుండి డెక్కన్ హెరిటేజ్ అకాడమీ దృష్టి సాదిస్తున్నదని, ఇది దక్షిణ ఆసియాలోని అతి పెద్ద మెగలిత్ మెన్ ఇర్స్ ప్రాంతమని ముడుమాల్ ప్రాంతం యొక్క విశిష్టతను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యునెస్కో జాబితాలో చోటు కోసం కృషి చేస్తున్నామని, దీనిని అధ్యయనం చేయడానికి ఇంకా పది సంవత్సరాలు పడుతుందని ఇక్కడ అధ్యయనం చేసేందుకు ఉస్మానియా పురావస్తు విభాగ విద్యార్థులతో ఇక్కడికి వచ్చి ఈ నిలువు రాళ్ళ యొక్క పరిరక్షణ ప్రాముఖ్యతను విశిష్టతను వారికి తెలియజేశామన్నారు. ఈ పరిశోధనలో పురావస్తు శాఖ టి నాగేష్, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ జయశ్రీ,ఉస్మానియా పురావస్తు విభాగ విద్యార్థులు, దక్కన్ హెరిటేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మహబూబ్ నగర్ జూన్ 21 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం "అంతర్జాతీయ యోగ దినోత్సవం" సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణంలో యోగ దినోత్సవాన్ని నిర్వహించినారు. ఈ యోగ దినోత్సవం లో రిజిస్ట్రార్ జుడీషియల్, హై కోర్టు, హైదరాబాద్ జీవన్, యోగ ఇన్స్ట్రక్టర్ గా జిల్లా కోర్టు ఆవరణంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి . బి .పాపిరెడ్డి మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరూ చేయాలని యోగ చేయడం వల్ల మనం ఆరోగ్యంగా వుంటాము. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ఈ ఒక్కరోజే కాకుండా ప్రతి రోజూ యోగ చేయాలి అని తెలిపారు. మనం అందరం యోగ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో ముందు ఉంటాము. భవిష్యత్ లో ఒడిదుడుకులు లేకుండా జీవితం సాఫీ గా సాగుతుంది. మనం అన్ని సాధించి తీరుతాం అనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అని తెలియచేసినారు. అన్ని కోర్టులోని న్యాయ మూర్తులందరు మొదటి అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి , రెండవ అదనపు జిల్లా జడ్జి వి.శారద దేవి, మూడవ అదనపు జిల్లా జడ్జి ఆర్.శ్రీదేవి, పోక్సో కోర్టు తమన్ రాజా రాజేశ్వరి , ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వి.ఈశ్వరయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి.రాధిక , ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ మమత రెడ్డి , స్పెషల్ మొబైల్ కోర్టు మునవర్ హుస్సేన్, నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి. భావన, మరియు బార్ ప్రెసిడెంట్ అనంత రెడ్డి, అడ్వకేట్స్ , కోర్టు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు. జైలు అదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మరియు క్యాలెండర్ యాక్టివిటీస్ ప్రకారంగా నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి భావన శనివారం జిల్లా జైలు లో జైలు అదాలత్ ను నిర్వహించినారు. జైలు అదాలత్ లో మొత్తం (02) కేసులను పరిష్కరించి నారు. జైలు లో ఉన్న ఖైదీలు వారు వారిపై మోపబడిన నేరాన్ని ఒప్పుకున్నారు. కావున వారు అనుభవించిన జైలులో ఉన్న కాలాన్ని తీసివేసి మరియు కొంతకాలం పాటు శిక్షకాలం పూర్తి అయిన తర్వాత వారిని విడుదల చేయమని జైలు అదాలత్ లో ఉత్తర్వులు ఇచ్చినారు. ఈ జైలు అదాలత్ లో చీఫ్ లీగల్ ఎయిడ్ కె.రవీందర్ నాయక్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మల్లరెడ్డి, శివరాజ్, జైలర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరూ అలవాటుగా చేసుకోవాలి

ల:జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత



**గద్వాల జూన్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** ఆరోగ్యమే మహాభాగ్యమని ఇందుకు యోగ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత అన్నారు. 11వ,అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా,జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,యోగాను ప్రతి ఒక్కరూ అలవాటుగా చేసుకోవాలని అన్నారు.యోగ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు సహాయపడుతుందన్నారు.యోగ ఆసనాల వల్ల ఒత్తిడి తగ్గి ప్రశాంతత,రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని సూచించారు.ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి రోజు ఒక గంటను యోగా కొరకు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జ్ రవి కుమార్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్,అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మి,ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత,న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో యోగ ముఖ్యమైనది

-ప్రధానోపాధ్యాయుడు వి.రఘు



**నాగర్ కర్నూల్ : జూన్ 21** ప్రజా జ్యోతి ఈరోజు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.రఘు, శిక్షకుడు జంగిటి కృష్ణమోహన్ యోగ కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రఘు మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ అతి ముఖ్యమైనది విద్యార్థిదశలోనే యోగాను అభ్యసనం చేసుకుంటే శారీరకంగానే కాకుండా మానసికమైన దృఢత్వం పొందవచ్చని అన్నారు.అనంతరం యోగ శిక్షకుడు కృష్ణ మోహన్ మాట్లాడుతూ యోగ విద్య అనేది పురాతనమైనదని భారతదేశ సంపద ఐన యోగ ఇతర దేశాలకు మార్గదర్శకమైనదని,ఈ యోగ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నెలకొనే విధంగా ప్రధాని మోదీ కృషి చేశారని అన్నారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేస్తే శారీరక మానసిక ఒత్తిళ్లను అధిగమించి ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రకాష్ బాబు, ప్రసాద్,కరుణాకర్ రెడ్డి,కేవీ.రాధా,విమలా దేవి, సామా రమేష్,గంజి రమేష్,గోపాల్ చారిలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్ 21:** రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పార్ణికా రెడ్డి అన్నారు.శనివారం నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలంలో ఇండ్ల నిర్మాణం సంబంధించిన భూమి పూజ, ముగ్గు వెయడం కార్యక్ర మంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. అప్పిరెడ్డిపల్లి గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ తెలంగా ణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తూ ఈ రైతాంగాన్ని ఆదుకోనాలని ఉద్దేశంతో ప్రతి ఒక అమలు చేయండం జరిగిందన్నారు ఈరోజు వరకు వరకు పది ఎకరాల వరకు రైతుబంధు వాళ్ల వాళ్ల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ తెలిపారు. సోమవారం మిగతా రైతులకు మొత్తం రైతు భరోసా నిధులు అందరి అకౌంట్లో జామ కావడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ పాల నలో రేవంత్ రెడ్డి నాయక త్వంలో మహిళలకు ఉచి తంగా బస్సు , ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నడని అన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలని ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ అవకాశం



వినియోగించుకొవాలనీ ప్రజలను కోరారు. మీకు ఏ అవసరం వచ్చినా సమాచా రం అందించండి నేరుగా మీ దగ్గరకు వచ్చి కలిసిన మీ అవసరం తీరుస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసు దన్ రెడ్డి,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవరెడ్డి,కాంగ్రెస్ నాయకులు గోవ ర్ధన్ రెడ్డి,టి మాధవ్,ఎ హనుమంతు, మేకలి నాగప్ప, పి వెంకటరెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, బీమానికప్ప,రాము, కురువ గుండప్ప, కురువ మల్లేష్ ,కురువ రాజు,ఈ కనకప్ప, జి గంగప్ప, తిరుమలయ్య,బి కాశీనాథ్ బి రాము మేకలి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ



**15 తులాల బంగారం 12 వేల నగదు అపహరణ**

**-మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన**

**-ఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రమణారెడ్డి**

**-క్లూస్ టీంతో ఆధారాల కొరకు అన్వేషణ**

**జడ్చర్ల జూన్ 21 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ పరిధి లోని పట్ట పగలే ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి 15 తులాల బంగారం తో పాటు నగదును అపహరించిన ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దీంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మిడ్జిల్ మండల కేంద్రంలో ఓ ఇంట్లో పట్టపగలే చోరీ చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన నాగరాజు తన బొలెరో వాహనంపై పెబ్బేరు ప్రాంతానికి వెళ్లగా ఇంట్లో ఉన్న తన తల్లి, భార్య కలిసి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలానికి వెళ్లారు. దీంతో మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారంతో పాటు పన్నెండు వేల నగదును అపహరించారు. కాగా ఇంటి యజమాని నాగరాజు తన ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు విరగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న మిడ్జిల్ ఎస్సై శివ



నాగేశ్వర్ నాయుడు బాధితుడి ఫిర్యాదు మేరకు క్లూస్ టీం సహాయంతో ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మరోవైపు డిఎస్పి రమణారెడ్డి, రూరల్ సీఐ నాగార్జున గౌడ్ ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ మాట్లాడుతూ బాధితుడు నాగరాజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి తాళాలు విరగొట్టి నగలు, నగదును అపహరించారని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు. కాగా వ్యవసాయం చేసుకొని రూపాయి కూడా పెట్టి కొనుగోలు చేసిన బంగారాన్ని నగదును దుండగులు అపహరించడంతో బాధితులు బోరున విలపించారు. కాగా మండల కేంద్రంలో ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఇంటి తాళాలు బట్టి చోరీ జరగడంతో కాలనీవాసులతోపాటు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. తామునిత్యం ఉదయం పూట ఇండ్లకు తాళాలు వేసి వ్యవసాయ పొలాలకు వెళ్తామని ఆ సమయంలో తమ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. స్థానిక పోలీసులు ఉదయం పూట కూడా కాలనీలో బీటు నిర్వహించి తమ ఆస్తుల రక్షణ కల్పించాలని సైనికులు కోరుతున్నారు.

## అయ్యప్ప ఆలయంలో.. యోగ దినోత్సవ వేడుకలు



**నాగర్ కర్నూల్ జూన్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం అచ్చంపేట కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద అంజనీ మాత సేవా సమితి ఆధ్వర్యంలోయోగ దినాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు యోగ ఆసనాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ యోగా ఆసనాల వల్ల కలిగే ఉపయోగాలను మండికారి బాలాజీ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా దైన0దిన జీవితంలో యోగాను నిరంతర సాధనగా అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగ విశిష్టత కలిగిన పాట విడుదల: ప్రముఖ గాయకుడు, చిత్రకారుడు సామాజిక వేత మండికారి బాలాజీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రముఖ గాయకుడు మండి కారి బాలాజీ రాసిన పాటను గాయకుడు ఆవంచ శేఖర్ ఆలపించారు. కాగా ఈ పాటలు అంతరాజాలం బెజవాడ కనకదుర్గమ్మ దేవాలయం ముందర ఆల్ ఇండియా కటికే సమాజ్ ప్రధాన కార్యదర్శి డబ్బి కార్ శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత కటికసంఘం ఉపాధ్యక్షులు శివరాం బాబా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబ్బి కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు దైనందిన జీవితంలో యోగ ఒక భాగంగా మార్చుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా రచయిత మండికారి బాలాజీ ఆవంచ శేఖరును అభినందించారు. సామాజిక అంశాలపై వీరు ఇరువురు అనేక పాటలను విడుదల చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమంలో అంజలి మాత సేవా సమితి అధ్యక్షులు రాజపుత్ర సునీత భాయ్, ఆర్ఎస్ఎస్ నాయకుడు నారాయణ, రామస్వామి, ఓబుల శెట్టి హరికృష్ణ, శ్రీను వాసులు, కొండూరు గోపి మంత్రాల వేణు, ఓబుల శెట్టి హేమలత సంగీత భాయ్, మంగమ్మ, శకుంతల కృష్ణవేణి, సీతా, చంద్రకేళ దుర్గాబాయి, గంగాబాయ్, కవిత మాధవి, నీల తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి:

**గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్**

**కరీంనగర్ :** మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జియో ట్యాగింగ్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, జియో ట్యాగింగ్, పి. ఎం. ఏ. వై సైట్ లో నమోదు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,హౌసింగ్ పీడీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈ కాన్ఫరెన్స్లో ఎం.డి మాట్లాడుతూ అధిక వర్షాలు వచ్చేలోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసేలా లబ్ధిదారులకు సూచించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ సైట్ నందు ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు, ఫోటో వంటివి అప్లోడ్ చేయాలని తెలిపారు. అన్ని ఇండ్లకు జియో ట్యాగింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్